క్లుప్తంగా

విద్యార్థినుల ఆత్మహత్యలపై విచారణ జరిపించాలి

సాక్షి యాదాద్రి : భువనగిరి ఎస్సీ బాలికల వసతి గృహంలో ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బాలికల ఆత్మహత్యపై విచారణను వేగవంతంగా పూర్తి చేసి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బాధితుల కుటుంబాలకు న్యాయం చేయాలని ఆందోళన చేసిన వారిపై పోలీసులు నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలన్నారు.

'కూరెళ్ల'కు సన్మానం

రామన్నపేట : పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యను మంగళవారం పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంటకండ్ల దామోదర్‌రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటినే గ్రంథాలయంగా మార్చిన కూరెళ్ల కృషి భావితరాలకు స్ఫూర్తి దాయకమన్నారు. కార్యక్రమంలో జిల్లాఅధ్యక్ష కార్యదర్శులు జి.వెంకట్‌రెడ్డి, శ్రీశైలం, గాయం నారాయణరెడ్డి, గోదాసు అంజయ్య, బోగోజు గోవర్ధనచారి పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

చౌటుప్పల్ : మండల కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు స్కూల్‌బ్యాగులు, పాదరక్షలు అందజేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ చింతకింది కాటంరాజు, ప్రిన్సిపల్ మణిమాల, వైద్యులు జయంత్‌కుమార్, సౌజన్య, దివీస్ ప్రతినిధులు వెంకటరాజు, ఎస్.సాయి కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

చౌటుప్పల్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని పేద విద్యార్థుల పక్షాన పోరాడిన తమపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె మధుకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు లింగస్వామి, శివాజీ, మధు, శివకుమార్, గణేష్, నరేష్, వేణు, సాయి, బి.నరేష్, అమరేందర్, కిరణ్, నవీన్, నితిన్, వినోద్ పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి

గుండాల : నవాబుపేట రిజర్వాయర్ కాల్వల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతాంగానికి 2013 చట్టం ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ. జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. మండలంలో అసంపూర్తిగా మిగిలిపోయిన నిర్మాణం పనులను తక్షణమే చేపట్టి నీటిని విడుదల చేయాలన్నారు. ఆయన వెంట ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాలరాజు, మద్దెపురం రాజు, నాయకులు ఎండీ.ఖలీల్, బత్తిని భిక్షం పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులానికి సొంత భవనం నిర్మించాలి

ఆలేరురూరల్ : పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ. జహంగీర్ అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక మైనార్టీ గురుకుల పాఠశాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు, ఎంఏ ఇక్బాల్, రమేష్, గణేష్, నరేష్, రాజేష్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక సభలతోనే మార్పు



చెన్నప్పను సన్మానిస్తున్న లక్ష్మీనారాయణ

భువనగిరి రూరల్: ఆధ్యాత్మిక సభలతోనే మానవుల్లో మార్పు వస్తుందని ప్రముఖ కవి, ఉస్మానియా యునివర్సిటీ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షుడు, ఆచార్య మానస చెన్నప్ప అన్నారు. మండలంలోని వీరవెల్లి గ్రామంలో కస్తూరి అంజన్‌దాస్ 19వ ఆరాధన దినోత్సవం సందర్భంగా మాత, పిత ధ్యాన మందిరంలో నిర్వహించిన ఆధ్యాత్మిక సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా భగవద్గీత శ్లోకాలను కంఠస్థం చేసిన విద్యార్థినులకు నగదు బహుమతి అందజేశారు. డాక్టర్ కస్తూరి రాజారాం, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ కస్తూరి యాదగిరి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భగవద్గీత ప్రచార వక్త ఆర్మీ శ్రీనివాస్, సూర్యప్రకాశాంద్రగిరి స్వామి, శ్రీధర ఆచార్య స్వామి, వేదశ్రీ, వేదానందగిరి స్వామి, నిత్యానంద గిరిస్వామి, సీతారాములు చెన్న కిష్టయ్య, వేమన కృష్ణ, సదానందం పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

భువనగిరి రూరల్ : మండలంలోని వడపర్తి గ్రామంలో డీవిఆర్ వెంచర్‌లో గల తమ ప్లాట్లను దౌర్జన్యంగా పట్టా చేయించుకున్న వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పలువురు బాధితులు మంగళవారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ధర్నా నిర్వహించారు. అనంతరం తమ ప్లాట్ల వద్దకు వెళ్లకుండా తమ అనుచరులతో దాడులకు దిగుతున్నారని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సంతోష్ నాయక్, సంధార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి కవర్ షెడ్లు

- మార్కెట్‌యార్డులో షెడ్ల నిర్మాణానికి 2022లో రూ. 50లక్షలు మంజూరు
- ఇటీవల పూర్తయిన నిర్మాణ పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



మార్కెట్ యార్డులో నిర్మించిన కవర్ షెడ్

రామన్నపేట : రామన్నపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.50లక్షలతో చేపట్టిన రెండు కవర షెడ్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. మార్కెట్ యార్డ్‌లో కవర్‌షెడ్ల నిర్మాణానికి మార్కెటింగ్‌శాఖ నుంచి 2022 సంవత్సరంలో రూ. 50లక్షలు మంజూరయ్యాయి. దీంతో అప్పటి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కవర్ షెడ్ల నిర్మాణ పనులకు 2022 సెప్టెంబర్ 19న శంకుస్థాపన చేశారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని తూకం వేసే వరకు నిల్వ చేయడానికి కవర్ షెడ్లు దోహద పడతాయి. బిల్లుల చెల్లింపులో ఆలస్యం జరుగడంతో కవర్ షెడ్ నిర్మాణ పనుల్లో కొంత మేర ఆలస్యం జరిగిన ఎట్టకేలకు పనులు పూర్తికావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

తీరనున్న ఇబ్బందులు

రామన్నపేట వ్యవసాయ మార్కెట్‌కు రామన్నపేటతో పాటు కొమ్మాయిగూడెం, నీర్నెముల, బోగారం, నిధానపల్లి తదితర గ్రామాలకు చెందిన రైతులు ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకువచ్చి విక్రయిస్తుంటారు. మార్కెట్ ఆవరణలో కవర్ షెడ్లు లేకపోవడంతో వానాకాలం, యాసంగి సీజన్‌లలో రైతులు నానా ఇబ్బందులు పడేవారు. ప్రతి సీజన్‌లో వర్షాలు కురిసి రైతులు ఆరబెట్టిన ధాన్యం తడిసేది. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టడానికి, విక్రయించడానికి రైతులు ఇబ్బంది పడాల్సి వచ్చేది. కవర్ షెడ్లు అందుబాటులోకి రావడంతో రైతులకు ఇబ్బందులు తొలగనున్నాయి.

పట్టణాభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే



సీసీ రోడ్డు, డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మున్సిపాలిటీలోని 4వ వార్డులో రూ.20లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పేరుకుపోయిన సమస్యలను గుర్తించామన్నారు. యాదాద్రి ఆలయానికి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు సీస కృష్ణ గౌడ్, కౌన్సిలర్ సీస విజయలక్ష్మీ, దండబోయిన అనిల్‌యాదవ్, ముక్కెర్ల మల్లేష్, కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, కమిషనర్ అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

బహిరంగ క్షమాపణ చెప్పాలి

సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దళిత కార్డును వాడుకుని అర్హతను, స్థాయిని మించి, బీఆర్ఎస్ పార్టీలో మెప్పు కోసం సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని అన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి తగిన బుద్ధి చెబుతారన్నారు. సెంటిమెంట్‌ను ఎన్నికల్లో వాడుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తుందన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు బందారపు భిక్షపతి, కౌన్సిలర్ మల్లేష్, భరత్‌గౌడ్, హేమేందర్‌గౌడ్, గుండు నర్సింహగౌడ్, భాస్కర్, బూడిద మధు, వెంకటేష్, హరీష్ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



భువనగిరి : మాట్లాడుతున్న ప్రభాకర్

భువనగిరి : కేంద్ర పథకాలను ప్రజలకు తెలియజేయాలి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పార్లమెంట్ నియోజకవర్గ పొలిటికల్ ఇన్‌చార్జ్ ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ అన్నారు. బీజేపీ భువనగిరి పార్లమెంట్ ప్రభాస్ యోజన కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. నరేంద్ర మోదీ మూడో సారి ప్రధానిమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ప్రపంచంలో దేశాన్ని మూడవ ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనత మోదీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, పాపారావు, జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, నాయకులు మోహన్‌రెడ్డి, వేముల అశోక్, పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి

వలిగొండ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు నాగెల్లి సుధాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గావ్ చలో.. ఘర్ చలో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు గ్రామాల ఇన్‌చార్జ్‌లను నియమించారు. కార్యక్రమంలో మైసోళ్ల మత్స్యగిరి, వెలిమినేటి వెంకటేశం, కమతాల అదొక రెడ్డి, బండారపు రాములు, బచ్చు శ్రీనివాస్, తానీషా, రాంచంద్రమ్, ఆనంద్, నర్సింహ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్ కోసం బీజేపీకి ఓటు వేయాలి

చౌటుప్పల్ : దేశ భవిష్యత్ కోసం ప్రజలంతా పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు రిక్కల సుధాకర్‌రెడ్డి, గావ్‌చలో ప్రవాసీ కైరకొండ అశోక్ అన్నారు. మండల పరిధిలోని ఖైతాపురం గ్రామంలో మంగళవారం గావ్ ఛలో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుడ్డేటి ప్రవీణ్, గోపనబోయిన మధు, పక్కీరు వెంకట్‌రెడ్డి, గోపి లింగస్వామి, కొమ్ము పవన్, వినయ్‌కుమార్ రెడ్డి, గోపనబోయిన తేజ, రవీందర్ పాల్గొన్నారు.

విద్యారంగ, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని ధర్నా



ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

భువనగిరిటౌన్ : విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్), అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ భాస్కర రావుకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పెరబోయిన మహేందర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వస్తూపుల అభిలాష్ ఉప్పుల శాంతి కుమార్, ఎండీ నహీం, సుద్దాల సాయి, సూరారం జానీ, కంబాల వెంకటేష్ కంబాల రాజు,మారుపాక లోకేష్, ఎం జానీ దినేష్, కళ్యాణ్ సాయి, చరణ్, సుమన్, ప్రవీణ్, ప్రణయ్, రవితేజ, దుర్గాప్రసాద్, సుమన్ పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థినులకు రక్షణ కల్పించాలి



హాస్టల్ గదిని పరిశీలిస్తున్న కీర్తిరెడ్డి, తదితరులు

భువనగిరి: హాస్టల్ విద్యార్థినులకు రక్షణ కల్పించాలని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు కీర్తిరెడ్డి అన్నారు. పట్టణంలోని ఎస్సీ హాస్టల్‌లో పదో తరగతి విద్యార్థినులు భవ్య, వైష్ణవిలు ఆత్మహత్య చేసుకున్న గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్యకు పాల్పడితే ఇంత వరకు మహిళా మంత్రులు స్పందించకపోవడం విచారకరమన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సుర్వి లావణ్య, రాజమణి, మాధురి, వైజయంతి,రాణి, మాధవి, చంద్రలేఖ, విజయలక్ష్మి,రేణుక, మౌనిక,సుజాత, సుమిత్ర,సుమ, మల్లిక ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం



భువనగిరిటౌన్ : బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి : బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరి క్రైమ్ : సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ పట్టణ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట గిరీష్‌కుమార్ గౌడ్ ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముచ్చాల మనోజ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు బద్దం వాసుదేవరెడ్డి, దాసరి మధు, బింగి నరేష్ పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో..

భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్‌పై కేసు నమోదు చేయాలని ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నోముల తరుణ్, ఉదయ్, వికాస్, బాలాజీ, సాయి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, చిక్కుల వెంకటేష్, మజహర్, బీసుకుంట్ల సత్యనారాయణ, పిట్టల బాలరాజ్, ఎండీ సలావుద్దీన్ పాల్గొన్నారు.

బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం

ఆలేరురూరల్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఉట్కూరి సురేష్ ఆధ్వర్యంలో ఎస్సై వెంకటశ్రీనుకు ఫిర్యాదు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ స్థానిక రైల్వేగేటు వద్ద బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పల్లె సంతోష్, కలకుంట్ల లోకేష్, ప్రధాన కార్యదర్శి కర్రె అజయ్, పర్రె రమేష్, నరేష్, విక్రమ్, జూకంటి సంపత్, మల్లేష్, జహంగీర్, సాయిరామ్, సంతోష్, శివ, చంద్రశేఖర్, నర్సింగ్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భిక్షపతిగౌడ్, కౌన్సిలర్ మల్లేష్‌యాదవ్, సుడుగు జీవన్ రెడ్డి, బాల్‌రెడ్డి, కరణ్‌గౌడ్, బొజ్జ సాంబేష్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టి బొమ్మను మంగళవారం మోత్కూరులోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దహనం చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాల్క సుమన్‌పై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, బాలరాజు గౌడ్, మలిపెద్ది మల్లారెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, సురేష్, వెంకన్న, నరేందర్‌రెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

బహిరంగ క్షమాపణలు చెప్పాలి

మోత్కూరు : సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు బీసు రాహుల్, ఎన్.నవీన్, రవి, జాకీర్ పాల్గొన్నారు.

రాజాపేట : సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, నాయకులు బుడిగె పెంటయ్య గౌడ్, నెమిల కేదారి, చిమ్మి సత్యనారాయణ, ఐరేని నవీన్, పాండు, రాంగాళ్ల శ్రీను, ప్రభాకర్, భైర పాండు పాల్గొన్నారు.

మోటకొండూర్: సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానించిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను మంగళవారం కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ ఆధ్వర్యంలో దహనం చేశారు. అనంతరం బాల్క సుమన్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, అశోక్, నర్సింహ్మారావు, సంజీవ, మల్లేష్‌గౌడ్, నరేందర్, రామకృష్ణ, సిద్దులు, బాలకృష్ణ, గంగరాజు సాగర్ పాల్గొన్నారు.

బాల్క సుమన్ చిత్రపటానికి చెప్పుల దండ

భూదాన్‌పోచంపల్లి : సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ మంగళవారం పట్టణ కేంద్రంలో యువజన కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో బాల్క సుమన్ చిత్రపటానికి చెప్పుల దండవేసి నిరసన తెలిపారు. అనంతరం ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సీత సుధాకర్, జింకల జయసూర్య, గునిగంటి రమేష్, వెంకటేష్, కుక్క కుమార్, సందీప్, చేరాల సుధీర్, కుమార్, కుక్కఅరుణ్, కీర్తి సంజీవ, శ్రీనివాస్, యాదగిరి, సాయి, అరవింద్, నవీన్, మహేందర్, నరేశ్, భాస్కర్, భాను, నాగరాజు, రాము, విజయ్ పాల్గొన్నారు.

గుండాల : సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం బాల్క సుమన్ చిత్రపటానికి చెప్పుల దండ వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి దశరథ గుప్తా, అన్నెపర్తి యాదగిరి, ఎం.డి.సిరాజోద్దీన్, అత్తి సత్తయ్య, పొన్నగాని నారాయణ, రమేష్, రవికుమార్, అంజయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, పాశం సత్యనారాయణ, వల్లంభట్ల శ్రీనివాసరావు, బొమ్మగాని లక్ష్మయ్య, గూడెపు పాండు, నాగరాజు, మల్లేష్, మధు, వెంకటేష్, మహేష్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై కేసు నమోదు చేయాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో యూత్ కాంగ్రెస్ నాయకులు మేకల పవన్, మహేందర్, మల్లేష్, సుధీర్, వంశీ, లింగస్వామి, సురేష్, సాగర్ ఉన్నారు.

తుర్కపల్లి: సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భాస్కర్‌నాయక్, భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ మోహన్‌బాబునాయక్, చైతన్యమహేందర్‌రెడ్డి, శెట్టియ్య, నర్సింహులు, మహిపాల్‌రెడ్డి, రాజారాం నాయక్, వెంకటేష్‌యాదవ్, పవన్‌రాజు, బాలక్రిష్ణ, సొన్నాయిల రఘు, అంజయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు .

అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు

యాదగిరిగుట్ట: ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యపై బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ అన్నారు. యాదగిరిగుట్టలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు బిక్షపతిగౌడ్, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్, భరత్, హేమేందర్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, సాంబేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆలయ హుండీ లెక్కింపు

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని శ్రీ ఆంథోల్ మైసమ్మ దేవాలయ హుండీ లెక్కింపును మంగళవారం నిర్వహించారు. 134రోజులకు గాను 14లక్షల 607 రూపాయల ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణా ధికారి ఎస్.మోహన్‌బాబు, ఉమ్మడి నల్లగొండ జిల్లా సహాయ కమిషనర్ మహేందర్‌కుమార్ తెలిపారు.

వ్యాధులపై అవగాహన

రామన్నపేట : మండలంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వైఆర్‌జీకేర్-ఎల్‌డబ్ల్యూఎస్ సంస్థ సభ్యులు మంగళవారం ఎయిడ్స్, టీబీ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌పీ భిక్షమయ్య, సూపర్‌వైజర్ జయకుమార్, బాలజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ కార్యచరణపై అవగాహన

గుండాల : మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా మహిళా సాధికారిక త కేంద్రం ఆధ్వర్యంలో 10తరగతి విద్యార్థుల కు భవిష్యత్ కార్యాచరణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జీఈసీఓ రాధ, కౌన్సిలర్ మ హే ష్, నిఖిత, భార్గవి, ఎస్‌ఓ విజయలక్ష్మి ఉన్నారు.

వర్తక సంఘం కమిటీ ఎన్నిక

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి కొండపై మంగళవారం దుకాణదారుల వర్తక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గద్దమీది మాధవులు గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా కొన్నె రమేష్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల నర్సింగరావు, ఉపాధ్యక్షులుగా కీసరి బాలరాజుగౌడ్, వడ్లోజు వెంకటేష్, గుజ్జ శ్రీను, కోశాధికారిగా గుండ్లపల్లి నర్సింహ, సహాయ కార్యదర్శులుగా గద్దమీది రాజు, కన్నా యి సుగుణమ్మ, గౌరవ సలహాదారులుగా తడ్క వెంకటేష్, కైరంకొండ నవీన్‌లతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నాట్య కళా మండలి కమిటీ..

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర నాట్య కళా మండలి కళాకారుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పైళ్ల దామోదర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, జన్నాయికోడె నగేష్, మల్లేశం గౌడ్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

కురుమ సంఘం కమిటీ..

రాజాపేట : మండలంలోని సోమారం గ్రామానికి చెందిన కురుమ సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బండ లింగయ్య, ఉపాధ్యక్షుడిగా జూకంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చిన్నం బాలరాజు, కోశాధికారి పుప్పాల బాలసిద్దులు, కార్యదర్శి చిన్నం సంపత్‌కుమార్, సహకార్యదర్శిగా పుప్పాల భిక్షపతి, కర్రె పరుశరాములు, పుప్పాల కర్ణాకర్, సలహాదారుడిగా పుప్పాల నర్సయ్యను ఎన్నుకున్నారు. యువజన విభాగం అధ్యక్షుడిగా చిన్నం స్వామి, ఉపాధ్యక్షుడిగా మహేష్, కార్యదర్శి సిద్దులు, కార్యవర్గ సభ్యుడిగా శ్రీకాంత్ తదితరులు ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ ఫిషర్మెన్ మండల కమిటీ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో కాంగ్రెస్ ఫిషర్మెన్ మండల కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా ఎద్దు వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌గా దండు రమేష్, జనరల్ సెక్రెటరీగా సోమనబోయిన సత్తయ్య, కార్యదర్శిగా చామకూర ఉపేందర్, సభ్యులుగా బెజ్జరబోయిన బాలయ్య, ఆకుల నర్సయ్య, సారగండ్లగూడెం లక్ష్మయ్య, నరేష్, రమేష్, కుమార్, కల్వల నర్సింహ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జయరాములు, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, యాస లక్ష్మారెడ్డి, శేఖరరెడ్డి, నగేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం ఎన్నికలు

రామన్నపేట : మండలంలోని జనంపల్లి శ్రీ మల్లికార్జున గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఎన్నికలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. మొత్తం ఏడు డైరెక్టర్ స్థానాలకు గాను ఇద్దరు మహిళా డైరెక్టర్లు గోగు పద్మ, గోగు మాధవిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన ఐదు డైరెక్టర్ స్థానాలకు బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు. బాతుక నరేష్, ఎర్రబోయిన కిష్టయ్య, పండుగ స్వామి, ఆగు సత్యనారాయణ, మారసాని నర్సింహ డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు.

పాఠశాలకు బెంచీల బహూకరణ

భువనగిరి రూరల్ : మండలంలోని అనంతారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బద్దం రంగారెడ్డి సౌజన్యంతో రూ.60 వేల విలువ గల బెంచీలను ప్రధానోపాధ్యాయురాలు సబితకు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, ఉపసర్పంచ్ విఠల్ వెంకటేశ్, పాండు, యశ్వంత్‌రెడ్డి పాల్గొన్నారు.

'సమావేశానికి హాజరుకాకపోవడం సమంజసం కాదు'

ఆలేరురూరల్ :మున్సిపల్ సాధారణ సమావేశానికి చైర్మన్ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య హాజరుకాకపోవడం సమంజసం కాదని కౌన్సిలర్లు బేతి రాములు, చింతలపణి సునీత అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంగళవారం మున్సిపాలిటీ సాధారణ సమావేశం ఉందని కౌన్సిలర్లకు ఎజెండా పంపంపారన్నారు. అధికారులకు సమాచారం ఇవ్వకుండానే సాధారణ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ హాజరు కాకపోవడం ఏంటని ప్రశ్నించారు. మున్సిపల్ ప్రజలకు ఆయన అందుబాటులో ఉండడం లేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సి లర్లు సంగు భూపతి, సమంత పాల్గొన్నారు.

ఉద్యమకారులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం

మోటకొండూర్: ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే ఉద్యమకారులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరెళ్ల రమేష్ అన్నారు. మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భైరపాక నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, స్వామి తదితరులు ఉన్నారు.

'ఉపాధి' పని దినాలు పెంచాలి

భువనగిరిటౌన్ : ఉపాధి హామీ పథకం పని దినాలను పెంచాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు. మంగళవారం ఐద్వా ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని దినాలను వంద రోజుల నుంచి రెండువందల రోజులకు పెంచాలని, అభయ హస్తం డబ్బులను వాపస్ ఇవ్వాలని, కొత్త రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, పట్టణ ఉపాధ్యక్షురాలు మాయ రాణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం తొలగింపు



శిలా ఫలకం తొలగిస్తున్న జీపీ కార్మికులు

బొమ్మలరామారం: నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనం వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన శిలా ఫలకాన్ని మంగళవారం మండల అధికారులు తొలగించారు. బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో ఎన్ఆర్ ఈజీఎస్ పథకం కింద రూ.20లక్షలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణంలో ఉంది. పంచాయతీ పాలకవర్గం గడువు ముగియడంతో తాజా మాజీ సర్పంచ్ బట్కీరు బీరప్ప జనవరి 30న పంచాయతీ భవనం ప్రారంభించినట్లు శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. పాలకవర్గ గడువు ముగిసిన అనంతరం శిలాఫలకం ఏర్పాటు చేయడంతో పలువురు మండల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎంపీడీఓ సరిత, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, డిప్యూటీ తహసీల్దారు రామానుజాచారి, పంచాయతీ కార్యదర్శి స్వప్న మంగళవారం పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన జీపీ భవన ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని తొలగింపచేశారు.

కల్వర్టు కుంగి టిప్పర్ బోల్తా



పల్టీకొట్టిన టిప్పర్

భూదాన్‌పోచంపల్లి : శిథిలావస్థకు చేరిన కల్వర్టు కుంగి డాంబర్ లోడుతో వెళ్తున్న టిప్పర్ బోల్తా పడింది. ఈ సంఘటన మంగళవారం మధ్యాహ్నం జగత్‌పల్లి గ్రామశివారులో చోటు చేసుకుంది. నారాయణగిరి నుంచి జగత్‌పల్లి వరకు జరుగుతున్న రోడ్డు మరమ్మతులు జరుగుతున్నాయి. ఈ రోడ్డులో డాంబర్ లోడుతో వస్తున్న టిప్పర్ ఎదురుగా వస్తున్న కారుకు సైడ్ ఇచ్చే క్రమంలో శిథిలావస్థకు చేరిన కల్వర్టు పైపులు కుంగడంతో టిప్పర్ పక్కన ఉన్న కాల్వలో బోల్తా కొట్టింది. ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్ జహంగీర్‌కు గాయాలయ్యాయి.

గాయపడిన యువకుడు మృతి

ఆలేరురూరల్ : రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు మృతిచెందాడు. జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ (33) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాకలోని ఓ ప్రైవేట్ డెయిరీలో పనిచేస్తూ నియోజకవర్గ కేంద్రంలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. రోజూ మాదిరిగా సోమవారం మధ్యాహ్నం విధులు ముగించుకుని ఆలేరుకు బైక్‌పై బయలుదేరాడు. ఆలేరు శివారుకు రాగానే ఎదురుగా వస్తున్న తుపాన్ వాహనం శ్రీకాంత్ బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శ్రీకాంత్‌ను హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో గల ఓ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతిచెందాడు.మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటశ్రీను తెలిపారు.